# రాస్ – ఆచార్య రంగాకృషి విజ్ఞాన కేంద్రము
# తిరుపతి

## క్యాబేజిలో సమగ్ర సస్యరక్షణ

**విత్తన శుద్ధి:**

1. విత్తేముందు 100గ్రా. విత్తనానికి 2 గ్రా. ట్రైకోడర్మా మరియు స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా. కలిపి విత్తుకోవాలి.

**నారుమడి:**

1. నారుకుళ్ళు నివారణకు కాప్టాన్ 2 గ్రా./1 లీ. తో నారుమడిని తడపాలి
2. చెదపురుగులు, చీమల నివారణకు కార్బోఫ్యురాన్ గుళికలు 0.5 కె.జి. / హెక్టార్ చల్లుకోవాలి.
3. నైలాన్ నెట్‌ను నరుమళ్ళపైన కప్పినచో క్యాబేజి రెక్కల పురుగుల నుండి కొంతవరకు కాపాడవచ్చును.
4. బి.టి. మందును 1గ్రా./లీ. నారుమడిలో 10 రోజులకు ఒక సారి పిచికారి చేసిన క్యాబేజి రెక్కల పురుగులను నివారించ వచ్చును.
5. నల్లకుళ్ళు తెగులు నివారణకు మాంకోజెబ్ 2 గ్రా. / లీ. పిచికారి చేయాలి.

**నాటేసమయంలో:**

1. ప్రతి 25 క్యాబేజి వరుసలకు 2 వరుసల చొప్పున ఆవమొక్కలను నాటాలి.

**నాటిన తరువాత: పొగాకు లద్దెపురుగు నివారణకు:**

1. ట్రైకోగ్రామ బదనికలను 50000 / హె. వారానికి ఒకసారి నాటిన 15 రోజుల తరువాత విడుదల చేయాలి.
2. ఎన్.పి.వి. వైరస్ ద్రావణ 250 ఎల్.ఇ. /200 లీ. నీరు నాలుగు సార్లు పిచికారి చేయాలి.
3. ఎకరానికి 20 చొప్పున పక్షి స్థావరాలి ఏర్పాటు చేయాలి.
4. 10 కి. ల తవుడు + 1 కి. బెల్లం పాకం + 500గ్రా. కార్బారిల్ తగినంత నీటిలో కలిపి చిన్న చిన్న వుండలు చేసి 24 గం.లు పాటు ఉంచి సాయంత్రం వేళల్లో పొలంలో అక్కడక్కడ ఉంచాలి.

**క్యాబేజి రెక్కల పురుగులను నివారణ:**

1. 5% వేపగింజల ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.
2. బి.టి. మందును 1గ్రా./లీ. 10 రోజులకు ఒక సారి నాటిన 20 రోజుల తరువాత పిచికారి చేసిన క్యాబేజి రెక్కల పురుగులను నివారించ వచ్చును.
3. పురుగు ఉధృతి ఎక్కువుగా వుంటే స్పైనోశాడ్ 0.3 మి. లీ. పిచికారి చేయాలి.
4. పేనుబంక నివారణకు డైమిథోఏట్ 2 మి.లీ./లీ. పిచికారి చేయాలి.

**నల్లకుళ్ళు నివారణకు :**

1. వ్యాధి సోకిన ఆకులను తీసివేయాలి.

2. కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. / లీ. నీరు పిచికారి చేయాలి.

3 . ఎకరాకు 5 కి.ల బ్లీచెంగ్ పౌడర్‌ను భూమిలో వేయాలి.

## టమోటా

**విత్తన శుద్ధి:**

1. విత్తేముందు 1 కెజి. విత్తనానికి కాప్టాన్ 3 గ్రా. తో కలిపి విత్తుకోవాలి.

**నారుమడి:**

1. నారుకుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. / లీ. నీరు. తో నారుమడిని తడపాలి

2. చెదపురుగులు, చీమల నివారణకు కార్బోఫివరాన్ గులికలు 0.5 కె.జి. / హెక్టార్ చల్లుకోవాలి.

3. నైలాన్ నెట్‌ను నారుమళ్ళపైన కప్పినచో తెల్ల దోమల నుండి కొంతవరకు కాపాడవచ్చును.

4. ఆకుమచ్చ తెగులు నివారణకు మాంకోజెబ్ 2 గ్రా. / లీ. పిచికారి చేయాలి.

**నాటేసమయంలో:**

1. ప్రతి 16 వరుసలకు 1 వరుసల చొప్పున బంతి మొక్కలను నాటిన కాయతొలుచు పురుగును నివారించవచ్చును.

2. ట్రైకోడర్మా 10గ్రా. / 500 మి.లీ. నీరు + ఇమిడాక్లోపిడ్ 0.3 మి.లీ. / లీ. నీరు ద్రావణంలో వేర్లను ముంచి నాటుకొనినచో ఎండుతెగులు మరియు ఆకుతొలచు పురుగును నివారించవచ్చును.

**నాటిన తరువాత:**

1. తెల్ల దోమ నివారణకు ఇమిడాక్లోపిడ్ 0.3 మి.లీ. / లీ. నీరు నాటిన 10 రోజుల తరువాత పిచికారి చేయాలి.

2. పొగాకు లద్దెపురుగు నివారణకు:

ట్రైకోగ్రామ బదనికలను 2.5 లక్షలు / హె. వారానికి ఒకసారి పూత మొదలైన తరువాత విడుదల చేయాలి.

ఎన్.పి.వి. వైరస్ ద్రావణ 250 ఎల్.ఇ. /200 లీ. నీరు నాలుగు సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

3. టొమాటొ మొక్కకు కఱ్ఱ పూతాలను నాటిన నెల తరువాత ఏర్పాటు చేయాలి.

4. ఎండుతెగులు సోకిన మొక్కలను, ఆకులను తీసివేయాలి.

5. ఆకుమచ్చ తెగులు నివారణకు మాంకోజెబ్ 2 గ్రా. / లీ. పిచికారి చేయాలి.

6. తామర పురుగు నెవారణకు వేప నూనె 2.5 మి.లీ./లీ. నీరు కలిపి పిచికారి చేయాలి.

7. ఎఱ్ర నల్లి నివారణకు డైకోఫార్2.5 మి.లీ./ లీ. నీరు కలిపి పిచికారి చేయాలి.